27-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - సత్యాన్ని వినిపించేవారు ఒక్క తండ్రే, అందుకే తండ్రి నుండే వినండి, మనుష్యుల నుండి కాదు, ఒక్క తండ్రి నుండి వినేవారే జ్ఞానులు"

ప్రశ్న:- ఏ ఆత్మలైతే మన దేవీ-దేవతా వంశానికి చెంది ఉంటారో, వారి ముఖ్యమైన గుర్తులు ఎలా ఉంటాయి?

జవాబు:- వారికి ఈ జ్ఞానం చాలా మంచిగా మరియు మధురముగా అనిపిస్తుంది. వారు మనుష్య మతాన్ని వదిలి ఈశ్వరీయ మతముపై నడవడం మొదలుపెడతారు. శ్రీమతము ద్వారానే మనము శ్రేష్ఠముగా అవుతాము, ఇప్పుడు ఈ పురుషోత్తమ సంగమయుగము నడుస్తోంది, మనమే ఉత్తమ పురుష్ గా అవ్వాలి అని వారి బుద్ధిలోకి వస్తుంది.

ఓం శాంతి. మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలూ - ఆత్మాభిమానీ భవ. దేహ అభిమానాన్ని వదిలి స్వయాన్ని ఆత్మగా భావించండి. పరమాత్మ ఒక్కరేనన్న విషయము కూడా మీకు తెలుసు. బ్రహ్మను పరమాత్మ అని అనడం జరుగదు. బ్రహ్మ యొక్క 84 జన్మల కథను గురించి మీకు తెలుసు. ఇది వారి అంతిమ జన్మ. నేను వారిలోకే రావలసి ఉంటుంది. ఎవరైతే పూర్తి 84 జన్మలను తీసుకున్నారో, నేను వారికే చెప్తాను - నీకు నీ 84 జన్మలను గురించి తెలియదు, నేనే నీకు తెలియజేస్తాను. మొట్టమొదట మీరు ఈ విధంగా దేవీ-దేవతలుగా ఉండేవారు. ఇప్పుడు మళ్ళీ ఆ విధంగా తయారయ్యేందుకు పురుషార్థము చేయాలి. పునర్జన్మలనేవి మొదటి జన్మ నుండే ప్రారంభమవుతాయి. ఇప్పుడు తండ్రి అంటున్నారు - నేను మీకు ఏదైతే వినిపిస్తానో, అదే రైట్. మిగిలిన విషయాలు ఏవైతే మీరు విన్నారో, అవన్నీ రాంగ్. నన్ను ట్రూత్ అని అంటారు, అనగా సత్యాన్ని వినిపించేవారు. నేను సత్య ధర్మాన్ని స్థాపన చేయడానికి వస్తాను. సత్యంగా ఉన్నట్లయితే సంతోషంగా నాట్యం చేయండి అని అంటారు. ఇది జ్ఞాన నాట్యము. వారు - శ్రీకృష్ణుడు మురళిని వాయించినట్లుగా, రాసలీల చేసినట్లుగా చూపిస్తారు. వారు సత్యఖండానికి అధిపతి, కానీ వారిని కూడా ఆ విధంగా తయారుచేసేవారు ఎవరు? సత్యఖండ స్థాపనను చేసేవారు ఎవరు? అది సత్య ఖండము, ఇది అసత్య ఖండము. భారత్ సత్యఖండముగా ఉండేది. అప్పుడు ఈ లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేది. ఆ సమయంలో ఇంకే ఖండమూ లేదు. స్వర్గము ఎక్కడ ఉంది అనేది మనుష్యులకు తెలియదు. ఎవరైనా మరణిస్తే స్వర్గస్థులయ్యారు అని అంటారు. తండ్రి అర్థం చేయిస్తున్నారు - మీరు తలక్రిందులుగా వేలాడుతున్నారు, మాయకు ఆధీనులుగా అయిపోయారు. ఇప్పుడు మిమ్మల్ని తండ్రి వచ్చి సరిదిద్దుతున్నారు. భక్తులకు భక్తి ఫలాన్ని ఇచ్చేవారు భగవంతుడని మీకు తెలుసు. ఈ సమయంలో అందరూ భక్తిలో ఉన్నారు. శాస్త్రాలూ మొదలైనవేవైతే ఉన్నాయో అవన్నీ భక్తి మార్గానికి చెందినవి. ఈ పాటలు పాడడం మొదలైనవన్నీ భక్తి మార్గము. జ్ఞాన మార్గములో భజన ఉండదు. మనం శబ్దం నుండి అతీతముగా వెళ్ళాలని, తిరిగి వెళ్ళాలని మీకు తెలుసు. తండ్రి అంటారు - మధురమైన పిల్లలూ, మీ నోటి నుండి 'ఓ భగవంతుడా' అని కూడా ఎప్పుడూ అనకండి, అది కూడా భక్తి మార్గమే. కలియుగాంతం వరకూ భక్తి మార్గం నడుస్తుంది. ఇప్పుడు ఇది పురుషోత్తమ సంగమయుగము, ఇప్పుడు తండ్రి వచ్చి జ్ఞానం ద్వారా మిమ్మల్ని ఉత్తమ పురుషులుగా తయారుచేస్తారు. మీరు ఒక్క ఈశ్వరీయ మతముపైనే నడవండి. ఈశ్వరుడు ఏదైతే చెప్తారో, అది రైట్. బాబా మనుష్య తనువులోకి వచ్చి వినిపిస్తున్నారు - మీరు ఎంత వివేకవంతులుగా ఉండేవారు, ఇప్పుడు ఎంత అవివేకులుగా అయిపోయారు. మీరు స్వర్ణిమయుగములో ఉండేవారు, ఇప్పుడు ఇనుపయుగములోకి వచ్చేసారు. ఇక్కడివారు ఎవరైతే ఉంటారో వారికి ఈ జ్ఞానం చాలా మంచిగా అనిపిస్తుంది. ఇక్కడివారికి మధురముగా అనిపిస్తుంది. ఈ బాబా స్వయము కూడా గీతను చదివేవారు. బాబా లభించడంతో అంతా వదిలేసారు. గురువులను కూడా ఎందరినో ఆశ్రయించారు. వారంతా భక్తి మార్గపు గురువులు, జ్ఞాన మార్గపు గురువును నేనొక్కడినే అని తండ్రి చెప్పారు. ఎప్పుడైతే నా నుండి జ్ఞానాన్ని వింటారో, అప్పుడు వారిని జ్ఞానులు అని అనవచ్చు, మిగిలినదంతా భక్తియే. శ్రీమతమే శ్రేష్ఠమైనది, మిగిలినవన్నీ మనుష్య మతాలు, ఇది ఈశ్వరీయ మతము. అది రావణుని మతము, ఇది భగవంతుని మతము. భగవానువాచ - మీరు ఎంతటి మహా భాగ్యవంతులు, అందుకే ఇప్పుడు మీది వజ్రతుల్యమైన జన్మ. ఉంగరంలో కూడా వజ్రాన్ని మధ్యలో పెడతారు. మాలలో పైన పుష్పం ఉంటుంది, ఆ తర్వాత మేరువు ఉంటుంది. ఆదమ్, బీబీ అన్న పేర్లు కూడా ఉన్నాయి. మీరు మమ్మా, బాబా అని అంటారు. ఆదిదేవ్ మరియు ఆదిదేవి, వీరు సంగమయుగానికి చెందినవారు. సంగమయుగమే అన్నింటికన్నా ఉత్తమమైనది, ఇప్పుడు ఈ రాజ్యస్థాపన జరుగుతోంది. పిల్లలైన మీరు 16 కళల సంపూర్ణులుగా ఇక్కడే తయారవ్వాలి. పాత ప్రపంచాన్ని కొత్తగా తయారుచేయడానికి తండ్రి వస్తారు. ఈ ప్రపంచ కాల వ్యవధి ఎంత ఉంది అనేది కూడా పిల్లలైన మీకు తప్ప ఇంకెవ్వరికీ

తెలియదు. లక్షల సంవత్సరాలు అని అనేస్తారు. అవన్నీ అసత్యమైన విషయాలు. అసత్యమైన మాయ, అసత్యమైన శరీరము... అని అంటారు. సత్యాతి-సత్యమైనది కొత్త ప్రపంచమే. ఇది అసత్యమైన ఖండము. మళ్ళీ అసత్య ఖండాన్ని సత్య ఖండముగా తయారుచేయడం ఒక్క తండ్రి పనే. తండ్రి అంటారు - భక్తి మార్గంలో ఏదైతే చదివారో, దానినంతటినీ మర్చిపోండి. ఇది మీ అనంతమైన వైరాగ్యము. వారైతే కేవలం ఇళ్ళు-వాకిళ్ళను వదిలి ఈ ప్రపంచములోనే అడవులలోకి వెళ్ళిపోతారు. ఇది కూడా డ్రామాలో రచింపబడి ఉంది. ఎందుకు అన్న ప్రశ్న తలెత్తదు. ఇది తయారై-తయారుచేయబడిన ఆట. ఈ-ఈ విధముగా జరుగుతుంది అని పిల్లలైన మీకు తండ్రి అర్థం చేయిస్తారు. ఇతర ధర్మాలవారు ఎవరైతే ఉన్నారో, వారు స్వర్గములోకి రాలేరు. బౌద్ధ వంశమువారు, క్రిస్టియన్ వంశమువారు మొదలైనవారెవ్వరూ స్వర్గములోకి రారు. వారు తర్వాత వస్తారు. మొట్టమొదట దైవీ వంశము ఉంటుంది, ఆ తర్వాత ఇబ్రహీం, బుద్ధుడు, క్రైస్టు మొదలైనవారు వచ్చి తమ ధర్మాలను స్థాపిస్తారు. బాబా పురుషోత్తమ సంగమయుగములో వచ్చి ఈ దైవీ ధర్మాన్ని స్థాపన చేస్తారు.

ఏ ఆత్మ అయినా మొదట గర్భములోకే వస్తుంది. చిన్న పిల్లవాడి నుండి పెద్దగా అవుతారు. శివబాబా అయితే చిన్నగా-పెద్దగా అవ్వరు. అలాగే వారు గర్భము నుండి కూడా జన్మ తీసుకోరు. బుద్ధుని ఆత్మ ప్రవేశించింది, అంతకన్నా ముందైతే బౌద్ధ ధర్మం ఉండదు, వారి ఆత్మ తప్పకుండా ఇక్కడి మనుష్యులవరిలోనో ప్రవేశిస్తారు, ఆ తర్వాత గర్భములోకి తప్పకుండా వెళ్తారు. బౌద్ధ ధర్మాన్ని ఒక్కరే స్థాపించారు, ఆ తర్వాత వారి వెనుక ఇతరులు రావడం మొదలుపెట్టారు, అలా వృద్ధి జరుగుతూ వచ్చింది. ఎప్పుడైతే లక్షల సంఖ్యకు చేరుకుంటారో, అప్పుడు రాజ్యం నడుస్తుంది. బౌద్ధుల రాజ్యం కూడా ఉండేది. వీరంతా వెనుక వస్తారని తండ్రి అర్థం చేయించారు. వారిని గురువులు అని అనరు. గురువు ఒక్కరే ఉంటారు. వాళ్ళంతా తమ ధర్మాన్ని స్థాపన చేసి ఇక కిందకు దిగిపోవడం మొదలుపెడతారు. తండ్రి అందరినీ పైకి పంపించారు, ఆ తర్వాత ముక్తిధామం నుండి ఒక్కొక్కరూ కిందకు వస్తారు. మీరు కూడా జీవన్ముక్తి నుండి కిందకు వస్తారు. అలాగే వారు కూడా ముక్తి నుండి కిందకు వస్తారు. వారికేమి మహిమ ఉంటుంది? జ్ఞానమైతే ఆ సమయంలో కనుమరుగైపోతుంది. తండ్రి గతి, సద్గతుల కొరకు జ్ఞానాన్ని ఇస్తారు. వారు గర్భములోకి రారు. వీరిలో కూర్చున్నారు, వారికి వేరే పేరూ ఏదీ లేదు. ఇతరుల శరీరాలకు పేర్లు ఉన్నాయి. వారు పరమ ఆత్మ. వారు జ్ఞానసాగరుడు. ఈ జ్ఞానం మొదట ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము యొక్క ఆత్మలకే లభిస్తుంది ఎందుకంటే వారికే భక్తి ఫలము లభించాలి. భక్తిని మీరే ప్రారంభిస్తారు, మీకే ఫలాన్ని ఇస్తాను. ఇకపోతే మిగిలినవన్నీ ఉపకథలు మాత్రమే. వాళ్ళు 84 జన్మలను కూడా తీసుకోరు. తండ్రి అర్థం చేయిస్తున్నారు - పిల్లలూ, మీరు ఇప్పుడు దేహీ-అభిమానులుగా అవ్వండి. ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటాము అని అక్కడ కూడా భావిస్తారు, అక్కడ దుఃఖము యొక్క విషయము ఉండదు, వికారాల విషయము ఉండదు. వికారాలు రావణరాజ్యములో ఉంటాయి. అది నిర్వికారీ ప్రపంచము. మీరు అర్థం చేయించినా కానీ వారు ఒప్పుకోరు. కల్పపూర్వము వలె ఎవరైతే అంగీకరిస్తారో, వారే పదవిని పొందుతారు, ఎవరైతే అంగీకరించరో వారు పొందరు. సత్యయుగములో అందరూ పవిత్రముగా, సుఖ-శాంతులలో ఉంటారు. అన్ని మనోకామనలు 21 జన్మల కొరకు పూర్తవుతాయి. సత్యయుగములో ఎటువంటి కామనా ఉండదు. ధాన్యము మొదలైనవన్నీ అపారముగా లభిస్తాయి. ఈ బొంబాయి మొదట ఉండేది కాదు. దేవతలు ఉప్పునీటి తీరాలపై ఉండరు. తీయని నదులు ఎక్కడైతే ఉండేవో, అక్కడ దేవతలు ఉండేవారు. మనుష్యులు కొద్దిమందే ఉండేవారు, ఒక్కొక్కరికి ఎంతో భూమి ఉంటుంది. సుదాముడు రెండు పిడికెళ్ళ అటుకులను ఇచ్చాడని, దానికి బదులుగా మహళ్ళు లభించాయని చూపిస్తారు. మనుష్యులు ఈశ్వరార్థము దాన-పుణ్యాదులు చేస్తారు. వాస్తవానికి అతనేమైనా బికారియా? ఈశ్వరుడు దాత. ఈశ్వరుడు మరుసటి జన్మలో ఎంతో ఇస్తారని భావిస్తారు. మీరు రెండు పిడికెళ్ళు ఇస్తారు, కొత్త ప్రపంచములో ఎంతో తీసుకుంటారు. మీరు ఎంతో ఖర్చు పెట్టి, అందరికీ శిక్షణ లభించాలని సెంటర్లు మొదలైనవి తయారుచేస్తారు. మీ ధనాన్ని ఖర్చు చేస్తారు, కావున రాజ్యాన్ని కూడా మీరే తీసుకుంటారు. తండ్రి అంటారు, నేనే మీకు నా పరిచయాన్ని ఇస్తాను, నా పరిచయం ఎవరికీ లేదు. అలాగే నేను ఏ తనువులోకి వస్తానో కూడా ఎవరికీ తెలియదు. నేను ఒక్కసారే వస్తాను, పతిత ప్రపంచాన్ని మార్చవలసి వచ్చినప్పుడు వస్తాను. నేనే పతిత-పావనుడను, నా పాత్ర సంగమయుగములోనే ఉంది, అది కూడా ఏక్యురేట్ సమయంలో వస్తాను. శివబాబా వీరిలోకి ఎప్పుడు ప్రవేశిస్తారు అనేది మీకేమైనా తెలుస్తుందా. శ్రీకృష్ణుని తిథి, తారీఖు, నిమిషాలు, ఘడియలు వ్రాస్తారు. వీరి నిమిషాలు మొదలైనవేవీ చెప్పలేరు. ఈ బ్రహ్మకు కూడా ఇంతకుముందు తెలియదు. ఎప్పుడైతే జ్ఞానాన్ని వినిపించారో, అప్పుడు తెలిసింది, ఆకర్షణ కలుగుతుంది. ఇతనిలోనైతే తుప్పు ఉండేది. ఎప్పుడైతే పరమపిత పరమాత్మ ప్రవేశించారో, అప్పుడు మీకు ఆకర్షణ కలిగింది మరియు మీరు పరిగెత్తారు. మీరు దేనినీ లెక్క చేయలేదు. తండ్రి అంటున్నారు - నేనైతే సంపూర్ణ పవిత్రుడను. ఆత్మలైన మీపై తుప్పు పట్టి ఉంది, ఇప్పుడు అది ఎలా తొలగుతుంది? డ్రామాలో

ఆత్మలందరికీ తమ-తమ పాత్రలు లభించి ఉన్నాయి. ఇది చాలా గుహ్యమైన విషయము. ఆత్మ ఎంత చిన్ననిది. దివ్యదృష్టి లేకుండా దానిని ఎవరూ చూడలేరు. తండ్రి వచ్చి మీకు జ్ఞానమనే మూడవ నేత్రాన్ని ఇస్తారు. ఆత్మలైన మనల్నే తండ్రి చదివిస్తారని మీకు తెలుసు. భక్తి మార్గములో జ్ఞానమనేది పిండిలో ఉప్పులా ఉంది. ఉదాహరణకు 'భగవానువాచ' అన్న పదము సరైనదే, కానీ శ్రీకృష్ణుడు అని అనేటప్పటికి రాంగ్ అయిపోతుంది. 'మన్మనాభవ' అన్న పదము సరైనదే కానీ దాని అర్థము తెలియదు. మామేకం అన్న పదమూ సరైనదే. ఇది గీతా యుగము. భగవంతుడు ఈ సమయంలోనే ఈ రథములోకి వస్తారు, వారు గుర్రపుబండిలో శ్రీకృష్ణుడు కూర్చున్నట్లుగా చూపించారు. నిజానికి భగవంతుని ఈ రథము ఎక్కడ, ఆ గుర్రపుబండి ఎక్కడ. ఏమీ అర్థం చేసుకోరు. ఇది అనంతమైన తండ్రి ఇల్లు. తండ్రి ఆత్మలందరికీ (పిల్లలందరికీ) 21 జన్మల కొరకు ఆరోగ్యము, ఐశ్వర్యము, సంతోషాలను ఇస్తారు. ఇది కూడా అనాది, అవినాశీ తయారై-తయారుచేయబడిన డ్రామా. ఇది ఎప్పుడు ప్రారంభమయ్యింది అనేది ఎవరూ చెప్పలేరు. చక్రం తిరుగుతూనే ఉంటుంది. ఈ సంగమయుగము గురించైతే ఎవరికీ తెలియనే తెలియదు. తండ్రి చెప్తున్నారు - ఈ డ్రామా 5,000 సంవత్సరాలది. సగం వరకూ సూర్యవంశీయులు, చంద్రవంశీయులు ఉంటారు, మిగిలిన సగభాగంలో అనగా 2,500 సంవత్సరాలలో మిగిలిన ధర్మాలవారంతా ఉంటారు. సత్యయుగములో నిర్వికారీ ప్రపంచమే ఉంటుందని మీకు తెలుసు. మీరు ఇప్పుడు యోగబలము ద్వారా విశ్వరాజ్యాన్ని తీసుకుంటారు. మమ్మల్ని ఎవరో ప్రేరేపిస్తున్నారు కావుననే మేము వినాశనం కొరకు వీటన్నింటినీ తయారుచేస్తున్నాము అని క్రిస్టియన్లు తాము స్వయం భావిస్తున్నారు. ఏమంటారంటే - మేము ఎటువంటి బాంబులను తయారుచేస్తున్నామంటే, వాటితో ఈ ఒక్క ప్రపంచాన్నే కాదు, ఇటువంటి 10 ప్రపంచాలను అంతం చేయవచ్చు. తండ్రి అంటారు, నేను స్వర్గ స్థాపన చేయడానికి వచ్చాను, ఇకపోతే వినాశనమునైతే వీరు చేస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అనంతమైన వైరాగులుగా అయి ఇప్పటివరకూ భక్తిలో ఏదైతే చదివారో లేక విన్నారో దానినంతటినీ మర్చిపోవాలి. ఒక్క తండ్రి నుండే విని, వారి శ్రీమతము ద్వారా స్వయాన్ని శ్రేష్ఠముగా తయారుచేసుకోవాలి.

2. ఏ విధముగా తండ్రి సంపూర్ణ పవిత్రులో, వారిపై ఎటువంటి తుప్పు లేదో, ఆ విధముగా పవిత్రముగా అవ్వాలి. డ్రామాలోని ప్రతి పాత్రధారికీ ఏక్యురేట్ పాత్ర ఉంది, ఈ గుహ్య రహస్యాన్ని కూడా అర్థం చేసుకొని నడుచుకోవాలి.

వరదానము:- తండ్రి మరియు వరదాత - ఈ డబుల్ సంబంధము ద్వారా డబుల్ ప్రాప్తిని పొందే సదా శక్తిశాలీ ఆత్మా భవ

సర్వ శక్తులు తండ్రి ఇచ్చిన వారసత్వము మరియు వరదాత ఇచ్చిన వరదానము. తండ్రి మరియు వరదాత - ఈ డబుల్ సంబంధము ద్వారా పిల్లలు ప్రతి ఒక్కరికీ ఈ శ్రేష్ఠ ప్రాప్తి అనేది జన్మించటంతోనే లభిస్తుంది. జన్మించటంతోనే తండ్రి బాలకుల నుండి సర్వ శక్తులకు యజమానులుగా తయారుచేస్తారు. అలాగే వరదాత సంబంధము ద్వారా జన్మ లభించటంతోనే మాస్టర్ సర్వశక్తివంతునిగా చేసి ''సర్వశక్తి భవ'' అనే వరదానాన్ని ఇస్తారు. కావున ఒక్కరి ద్వారా ఈ డబుల్ అధికారము లభించటముతో సదా శక్తిశాలిగా అవుతారు.

స్లోగన్:- దేహము మరియు దేహముతోపాటు పాత స్వభావ, సంస్కారాలు మరియు బలహీనతల నుండి అతీతులుగా అవ్వటమే విదేహీగా అవ్వటము.

మనందరికీ అతి స్నేహులు, బాప్ దాదా మనసుపై రాజ్యం చేసినవారు, తమ జీవితము మరియు కర్తవ్యాల ద్వారా గుణదానము చేసినవారు, సదా విదేహీ స్థితిలో ఉంటూ, ట్రస్టీగా అయ్యి యజ్ఞ రక్షకులుగా అయ్యి యజ్ఞ రక్షకులను తయారుచేసిన జానకి దాదీ గారి పుణ్య స్మృతి దివసము 27 మార్చి 2020. వారు ఆ రోజున అవ్యక్తవాసిగా అయ్యారు. వారి ద్వారా లభించిన అమూల్య శిక్షణలు సదా మనందరి చెవులలో మారుమ్రోగుతూ ఉంటాయి.

1. స్వయాన్ని ఆశీర్వదించుకోవాలంటే సూక్ష్మ అభిమానాన్ని పరిశీలించి దానిని త్వరగా అంతము చెయ్యండి.

2. తమ అవస్థను ఎంత స్థిరంగా-దృఢంగా తయారుచేసుకోవాలంటే సమయము, సంకల్పాలు ఏ కొంచెము కూడా వ్యర్థంగా పోకూడదు.

3. ప్రపంచములోని దుఃఖాన్ని, బాధను దూరం చేయటానికి అమాయకులుగా మరియు మధురంగా అవ్వండి, తల్లిలా పాలనను ఇవ్వండి.

4. ఎక్కువగా ఆలోచించటము, మాట్లాడటము మరియు చింతించటము ద్వారా శక్తి ఖర్చు అయిపోతుంది. సైలెన్స్ లో ఉన్నట్లయితే శక్తి జమ అవుతుంది.

5. పరచింతన చెయ్యటాన్ని మరియు ద్వేష దృష్టి కలిగి ఉండటాన్ని సమాప్తము చేసి స్వచింతన మరియు ప్రభు చింతన చెయ్యండి.

6. భాగ్యశాలిగా మరియు ఆనంద స్వరూపులుగా ఉండాలంటే బాబా నుండి ఆశీర్వాదాలను తీసుకుంటూ వెళ్ళండి.

7. ఎవరి పొరపాట్లు మనసులో ఉండకూడదు, మనసు స్వచ్ఛంగా ఉన్నట్లయితే ప్రశాంతంగా ఉంటారు.

8. తపస్వీలుగా అయ్యేందుకు త్యాగులుగా అవ్వండి, ఏ కొంచెము కూడా కోరిక లేక ఆసక్తి ఉండకూడదు.

9. మీ స్థితిని ఉన్నతంగా తయారుచేసుకోవాలంటే స్మృతిలో ఉండే గుప్త అభ్యాసాన్ని చేస్తుండండి, సాధారణమైన మాటలను మాట్లాడే అలవాటు లేక వినే అలవాటు ఉండకూడదు.

10. మీ సతోగుణీ దృష్టి-వృత్తి ద్వారా, పరస్పరం సతోగుణీ వ్యవహారము ద్వారా మీ సంపూర్ణతను సమీపంగా తీసుకురండి.

11. అంతర్ముఖులుగా అయినట్లయితే అష్ట శక్తులూ మీ సఖుల రూపంలో మీ సహచరులుగా మరియు సహయోగులుగా అవుతాయి.